Ministry of Cooperation | सहकारिता मंत्रालय
Government of India | भारत सरकार

राष्ट्रीय सहकारी प्रशिक्षण परिषद
NCCT
NEW DELHI
NATIONAL COUNCIL FOR COOPERATIVE TRAINING

# NCCT CO-OP NEWS BULLETIN

**Date: 19.04.2024**

| Sr No | Date | Publication | Edition/Language | Page no. | Circulation |
|---|---|---|---|---|---|
| 1. | 14-04-2024 | Hans India | Hyderabad?English | 14 | 125400 |
| 2. | 14-04-2024 | Nava Telangana | Hyderabad/ Telugu | online | |
| 3. | 15-04-2024 | V6 Telugu | Hyderabad/ Telugu | online | |
| 4. | 16-04-2024 | Sahakara Samacharam | Hyderabad/ Telugu | 23 & 24 | 25000 |

| Publication: | Hans India, Pg 14 | Edition: | Hyderabad |
|---|---|---|---|
| Published Date: | April 14, 2024 | | |

# NCCT holds training

National Council for Cooperative Training (NCCT), tasked with upskilling and empowering cooperative societies, conducted 3,619 training programmes across the country during the financial year 2023-24, surpassing its target of 3,140 by 15.25 per cent. During the financial year ending March 31, 2024, the NCCT trained 2,21,478 people associated with cooperatives in the country, registering a 10.78 per cent increase over the target of 2 lakh participants. The NCCT, an autonomous society promoted by Union Ministry of Cooperation, is responsible for organising cooperative training with focus on cooperative management.

| Publication: | Nava Telangana | Edition: | Online |
|---|---|---|---|
| Published Date: | April 14, 2024 | | |

https://navatelangana.com/2-21-lakhs-in-ncct-cooperative-training-programmes/#google_vignette

**NCCT సహకార శిక్షణా కార్యక్రమాలలో 2.21 లక్షల మంది**

**నవతెలంగాణ-హైదరాబాద్** : నేషనల్ కౌన్సిల్ ఫర్ కో ఆపరేటివ్ ట్రైనింగ్ (NCCT), సహకార సంఘాలకు నైపుణ్యాన్ని పెంపొందించడం మరియు సాధికారత కల్పించడంతో పాటు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 3,140 శిక్షణా కార్యక్రమాల లక్ష్యాన్ని 15.25 శాతం తో అధిగమించి 3,619 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. మార్చి 31, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో, NCCT దేశంలోని సహకార సంఘాలతో అనుబంధించబడిన 2,21,478 మందికి శిక్షణ ఇచ్చింది. తద్వారా, 2,00,000 మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో పోలిస్తే 10.78 శాతం పెరుగుదలను నమోదు చేసింది. "2022-23 సంవత్సరంలో అన్ని రంగాలలో అత్యధిక విజయాలను నమోదు చేసిన తర్వాత, NCCT యొక్క ప్రయత్నాలు – ఇది నిర్వహించిన శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాల సంఖ్య లేదా శిక్షణ పొందిన పాల్గొనేవారి సంఖ్య, లేదా భారత ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు మరియు కొత్త కార్యక్రమాల గురించి ప్రజలలో అవగాహనను వ్యాప్తి చేయడానికి సోషల్ మీడియాను ఉపయోగించడం వంటివి 2023-24లో అదే స్థాయిని అధిగమించాయి " అని NCCT సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. "వివిధ సామాజిక మాధ్యమాల వినియోగం ద్వారా సహకార మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల గురించి సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో NCCT పెద్ద పాత్ర పోషించింది" అని అధికారి తెలిపారు. 2023-24లో మొత్తం పాల్గొన్న వారిలో 70,169 (31.68 శాతం) మంది మహిళలు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలకు హాజరైనట్లు NCCT అధికారి తెలిపారు. మొత్తం హాజరైన వారిలో (221478), 44 శాతం మంది జనరల్ కేటగిరీకి చెందినవారు, 13 శాతం ఎస్సీ వర్గానికి చెందినవారు, 9 శాతం మంది ఎస్టీ కేటగిరీకి చెందినవారు మరియు 34 శాతం ఓబీసీ కేటగిరీకి చెందినవారు. 2023-24 సంవత్సరంలో, NCCT మరియు దాని శిక్షణా విభాగాలు కూడా అనేక కొత్త అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి మరియు ప్రముఖ అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థలు, సంస్థలు, విశ్వవిద్యాలయాలు మరియు పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నాయి.

| Publication: | V6 Telugu | Edition: | Online |
|---|---|---|---|
| Published Date: | April 14, 2024 | | |

https://www.v6velugu.com/national-council-for-co-operative-training-ncct-trained-221-lakh-people

V6 NEWS ప్రభాత వెలుగు

హోమ్ హైదరాబాద్ దేశం తెలంగాణం విదేశం ఆంధ్రప్రదేశ్ ఆట తీన్మార్ టాకీస్ బిజినెస్ క్రైమ్

# ఎన్సీసీటీలో 2.21 లక్షల మందికి శిక్షణ

హైదరాబాద్ April 14, 2024




**హైదరాబాద్, వెలుగు:** నేషనల్ కౌన్సిల్ ఫర్ కో–ఆపరేటివ్ ట్రైనింగ్ (ఎన్సీసీటీ), సహకార సంఘాలకు నైపుణ్యం, సాధికారత కల్పించడానికి 2023-–24లో దేశవ్యాప్తంగా 3,619 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. ఇందులో 2.21 లక్షల మంది పాల్గొన్నారు. చేనేత, ఫుడ్‌ప్రాసెసింగ్, డెయిరీ వ్యాపారాల వంటి వాటివి సహకార రంగ సంస్థలు అంటారు. భారత ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రజలలో అవగాహనను వ్యాప్తి చేయడానికి సోషల్ మీడియాను కూడా ఉపయోగిస్తున్నామని ఎన్సీసీటీ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిలో 70,169 (31.68 శాతం) మంది మహిళలు ఉన్నారు. 2023-–24 సంవత్సరంలో, ఎన్సీసీటీ, దాని శిక్షణా విభాగాలు అనేక కొత్త అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయ జాతీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో భాగస్వామ్యాలు కుదుర్చుకున్నాయి.

| Publication: | Sahakara Samacharam, Pg 23&14 | Edition: Telangana | PRint |
|---|---|---|---|
| Published Date: | April, 2024 | | |



Strengthening of o-op Sugar Mills under Central Sector Scheme



# బలోపేతం కానున్న సహకార చక్కెర మిల్లులు (సెంట్రల్ సెక్టార్ పధకం)


డాక్టర్ యస్‌యల్‌యన్‌టి శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ,
ఐసియం రాజేంద్రనగర్, హైద్రాబాద్


భారతదేశంలో 60వ మరియు 70వ దశకాలలో, సహకార రంగంలో ఏర్పాటు కాబడిన సహకార చక్కెర మిల్లులు సమర్థవంతముగా పనిచేయడం ద్వారా, దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యముగా పారిశ్రామిక రంగంలో ఈ సంస్థలు ప్రాధాన్యతను సంతరించుకున్నది.

కాలక్రమేణా, దేశ పారిశ్రామిక రంగంలో వచ్చిన అధునాతన పద్ధతులు, యాంత్రికీకరణలో మార్పులు, ప్రైవేటీకరణ, ప్రభుత్వ విధానములలో చోటు చేసుకున్న మార్పులు కారణముగా సహకార చక్కెర మిల్లులు పోటీపడలేక పోవడం, అంతర్గత నిర్వాహణ బలహీనతలు, కార్మిక సంఘముల వత్తిడు వలన ఈ సంస్థలు ఆర్థికముగా మరియు నిర్వాహణా పరంగా బలహీనపడటం జరిగినది.

**బలోపేతం కానున్న సహకార చక్కెర మిల్లులు :**

భారత దేశంలో సహకార వ్యవస్థ ప్రభలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి అవసరమగు సంస్కరణలు వివిధ పధకాల రూపకల్పనకి కేంద్ర సహకార మంత్రిత్వశాఖ శ్రీకారం చుట్టినది.

సహకార రంగంలోని వివిధ వ్యవస్థలు అనగా పాడి పరిశ్రమ, మత్స్య పారిశ్రామిక రంగం మరియు చక్కెర పరిశ్రమ ఆర్థిక బలోపేతానికి అనేక చర్యలను భారత ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగినది. ఈ వ్యవస్థల ఆర్థిక బలోపేతానికి అవసరమగు పధకాలను/విధానాలను రూపొందించడం ద్వారా వ్యవస్థలోని ఆర్థిక మూలాలని మెరుగుపరచి గ్రామీణ స్థాయిలో ఈ వ్యవస్థలపై ఆధారపడివున్న రైతులకు భరోసా కల్పించడానికి అవకాశాలు మెరుగుపరచడానికి కృషి చేయడం జరుగుచున్నది.

ప్రతిపాదించబడిన పధకాల ద్వారా ఆయా రంగాలపై రైతులకి విశ్వాసాన్ని కల్పించడం తద్వారా వారి భాగస్వామ్యాన్ని పటిష్టవంతం చేయడానికి, తమ ఆర్థిక వనరులని మెరుగుపరచుకోవడానికి ఆస్కారం వుంటుంది.

**ప్రస్తుత పనితీరు :**

భారతదేశంలోని వ్యవసాయ ఆధారిత ప్రాసెసింగ్ పరిశ్రమలు అత్యంత ప్రాధాన్యత కలిగివున్నవి. దేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థలో చక్కెర పారిశ్రామిక రంగం శక్తివంతమైన ఆర్థిక సాధనంగా రూపొందించబడినది.

చక్కెర పరిశ్రమ రంగంలో సుమారుగా 5 లక్షల మంది కార్మికులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం కలిగివున్నారు. భారతదేశంలో 730 చక్కెర కర్మాగారాలు స్థాపించడం జరిగినది. వాటిలో ప్రైవేట్ రంగంలో (375), ప్రభుత్వ రంగంలో (43) మరియు సహకార రంగంలో (312) ఏర్పాటుకాబడినవి. అత్యధిక సంఖ్యలో చక్కెర కర్మాగారాలు అధిక ఉత్పత్తి వంటి అంశాలలో మహారాష్ట్ర (197), ఉత్తరప్రదేశ్(119), కర్ణాటక (67) అగ్రస్థానంలో ఉన్నాయి.

సహకారం రంగంలో పనిచేస్తున్న చక్కెర కర్మాగారాలు (312) అత్యధిక శాతం కర్మాగారాలు సుమారు 210 ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నవి. చక్కెర కర్మాగారాలు ఆర్థిక స్తోమత బట్టి వాట ఉత్పత్తి అవసరాలకు అనుగుణంగా వర్కింగ్ క్యాపిటల్ మరియు ఇతర ఋణాలు పొందలేని స్థితిలో ఉన్నవి.

**సెంట్రల్ సెక్టార్ స్కీమ్ మూలనిధి ఏర్పాటు :**

సహకార చక్కెర మిల్లు పనితీరుని మెరుగుపరచడానికి, బహిరంగ మార్కెట్ నుంచి సమీకరించుకోవడానికి వీలుగా, సహకార చక్కెర కర్మాగారాలకి అవసరమైన 'మూలనిధి' సమకూర్చు సహకార మంతిత్వశాఖ "సెంట్రల్ సెక్టార్ స్కీమ్" (Central Scheme) లో భాగముగా జాతీయ సహకార అభివృద్ధి కార్పోరేషన్‌కి "గ్రాంట్-ఇన్-ఎయిడ్" (Grant - In- Aid) ని కేటాయించడం జరిగింది.

**ఎథనాల్ / కోజెన్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు**

సహకార చక్కెర మిల్లుల బలోపేతానికి ప్రతిపాదించబడిన సెక్టార్ స్కీమ్ క్రింద జాతీయ సహకార అభివృద్ధి కార్పోరేషన్ 10,000/-

కోట్ల రూపాయిలు సమకూర్చడం జరిగినది, ఈ ఎథనాల్ మరియు కోజనరేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చు సెంట్రల్ సెక్టార్ స్కీమ్‌లో నిబంధనల ప్రకారం కేటాయించబడిన ద్వారా 77 సహకార చక్కెర మిల్లులలో ఎథనాల్ ప్లాంట్లు, 91 మి 20 m లు కోజనరేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చును. ని.. మేరకు 200 సహకార చక్కెర మిల్లులు వ్యాపార మూలధనపు బ.. పొందగలవు.

సెంట్రల్ సెక్టార్ స్కీమ్‌లోని నిబంధనల ప్రకారం పనిచేస్తున్న సహకార చక్కెర మిల్లులు ఈ ఋణ సదుపాయం పొందడానికి కలిగివున్నవి. అర్హత కలిగిన సహకార చెక్కర మిల్లులు జాతీయ సహకార అభివృద్ధి కార్పోరేషన్ నుంచి నేరుగా ఋణ సదుపాయం పొందవచ్చును. అర్హత పొందలేని సహకార చెక్కర మిల్లుల ప్రభుత్వ హామీమేరకు ఋణాలు పొందవచ్చును.

సెంట్రల్ సెక్టార్ పథకం నిబంధనల ప్రకారం సాధ్యాసాధ్యాల అంచనా మేరకు ఎథనాల్ ప్లాంటు అందుబాటులో వుంటుంది. వ్యయంలో 10 శాతం సహకార చక్కెర మిల్లులు భరించవలసి వుంటుంది.

సహకార చక్కెర మిల్లులో జరిగిన ఉత్పత్తి నిల్వల అంచనా మేరకు గరిష్ఠముగా 75 శాతం వర్కింగ్ కోసం నిధిని మరియు Floating of Rate of Interest ని జాతీయ సహకార అభివృద్ధి కా (NCDC) ద్వారా సమకూర్చడం జరిగింది.

సహకార చక్కెర మిల్లులు ఆర్థిక బలోపేతానికి తీసుకున్న చర్యలలో భాగంగా ఎథనల్ మరియు కోజనరేషన్ ప్లాంట్లు ఏర్పాటు కోసం నిబంధనలను అనుసరించి వడ్డీ రాయితీ (6%) లేదా వసూలు చేసిన వడ్డీ శాతం జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ అందించనున్నది.

సహకార రంగంలో సహకార చక్కెర మిల్లులు ఆర్థికంగా బలోపేతం కావడం వలన గ్రామీణ స్థాయిలో రైతులకు గిట్టుబాటు ధర అందించడం ద్వారా వారి జీవన ప్రమాణ స్థాయి పెంచడానికి దోహద పడడానికి సహకార చక్కెర మిల్లుల బలోపేతం ద్వారా గ్రామీణ యువతకి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అవకాశాలు గణనీయంగా మెరుగుపడును.



జగిత్యాల జిల్లా గొల్ల పల్లి పి ఎ సి యస్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నందు మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డిసిఓ శ్రీ యం సత్య నారాయణ గారు



జగిత్యాల జిల్లా సిరికొండ పిఎసియస్ పరిధి లో తక్కళ్ళ పల్లి నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అడాప్షన్ అధికారి శ్రీ వేణు మాధవ్ గారు



జగిత్యాల జిల్లా సిరికొండ పిఎసియస్ నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డిసిఓ శ్రీ యం సత్య నారాయణ గారు .

# LOCATIONS OF NCCT INSTITUTES




**NATIONAL COUNCIL FOR COOPERATIVE TRAINING**


(AN AUTONOMOUS SOCIETY PROMOTED BY MINISTRY OF COOPERATION, GOVERNMENT OF INDIA)

3, Siri Institutional Area (3rd Floor), August Kranti Marg, New Delhi-110016

011-41096510 secy-ncct@gov.in www.ncct.ac.in